# పురపాలక శాఖలో
# 2వేలకుపైగా పోస్టుల భర్తీ

- కొత్తగా 83 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు
- త్వరలో సిబ్బంది నియామకం
- ఖాళీల వివరాలను ప్రభుత్వానికి పంపిన పురపాలకశాఖ డైరెక్టరేట్
- ఈవారంలోనే ఆర్థిక శాఖ క్లియరెన్స్
- త్వరలో నోటిఫికేషన్ వచ్చే అవకాశం

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖలో దాదాపు 2వేల నుంచి 3వేల దాకా ఖాళీ పోస్టులు భర్తీ కానున్నాయి. పోస్టుల భర్తీ తాలూకు వివరాలను ఇప్పటికే రాష్ట్ర పురపాలకశాఖ డైరెక్టరేట్ పూర్తి చేసింది. ఖాళీల వివరాలను పేర్కొంటూ ఫైలును ప్రభుత్వానికి సమర్పించింది. ఈ వారం లోనే పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ పచ్చజెండా ఊపే అవకాశం ఉంది. పోస్టులన్నింటినీ రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయ నుండడంతో నియామక ప్రక్రియను టీఎస్‌పీఎస్సీ నిర్వహించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. భర్తీ కానున్న ఖాళీలు ఎక్కువగా కొత్త మున్సిపాలిటీలు, కార్పో రేషన్లలో ఉండనున్నాయి. పాత మున్సిపాలిటీల్లోని ఖాళీలను కూడా కొత్తవాటితోపాటు భర్తీ చేయనున్నట్లు తెలిసింది. సాధా రణంగా 40వేల జనాభా ఉన్న ఒక్క మున్సిపాలిటీలో కనీసం 36మంది సిబ్బంది అవసరం ఉంటుంది. అయితే... కొత్త మున్సిపాలిటీల్లో ముగ్గురు, నలుగురుకు మించి అధికారులు, సిబ్బందిలేరు. ఇటీవల పట్టణప్రగతికార్యక్రమం సందర్భంగా ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 128 మున్సిపాలిటీలు, 12 కార్పొరేషన్లు ఉన్నాయి. వీటిలో 2వేల నుంచి 3వేల మధ్యలో పోస్టులు ఖాళీ గా ఉన్నట్లు అధికారులు తేల్చారు. ఇప్పుడున్న మున్సిపా లిటీ లు, కార్పొరేషన్లలో కొత్తగా 83 ఏర్పాటయ్యాయి. నూతన మున్సిపాలిటీల్లో సిబ్బంది ముఖ్యంగా కమిషనర్ల కొరత ఉండ డంతో అనేక మున్సిపాలిటీలకు ఎంపీడీవోలు, ఇతర అధికా రులు ఇంచార్జ్ కమిషనర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. కొత్తగా భర్తీ చేయబోయే పోస్టుల్లో కమిషనర్లు, అకౌంటెంట్లు, ఇంజ నీర్లు, జూనియర్ అసిస్టెంట్లు,టౌన్ ప్లానింగ్ అధికారులు, బిల్ కలెక్టర్లు తదితర పోస్టులు ఉన్నాయి. టెక్నికల్, నాన్ టెక్నికల్ పోస్టులు భర్తీ కానున్నాయని డైరెక్టరేట్ అధికారులు తెలిపారు.